పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,
శ్రీ.పి.చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్,
మెప్మా, గుంటూరు.

వరకు,
అన్ని జిల్లాల పధక సంచాలకులుకు.
మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్, వి. యం. సి గారికి.

**లేఖ నెంబర్.1480/OPSS/2016-17, తేది:20-04-2018.**

అమ్మా / అయ్యా,

విషయము: మెప్మా – పట్టణ ప్రాంతాలలో ఒకటవ తరగతి, అరవ తరగతి మరియు ఎనిమిదవ తరగతి ఆర్హులైన అభ్యర్ధులను ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ ద్వారా గుర్తించి అట్టివారిని మునిసిపల్ స్కూల్లో చేర్పించుట - గురుంచి.

సూచిక: - ఆ.ప్ర.మెప్మా మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు సమన్వయ సమావేశం తేది: 19-04-2018, గోరంట్ల, గుంటూరు.

***

పై సూచికలో పేర్కొన్న విధంగా అన్ని జిల్లాల పధక సంచాలకులు, మెప్మా వారికీ తెలియజేయనది ఏమనగా దేశంలోనే మొదటి సారిగా 2016-17 వ సంవత్సరములో పురపాలక మరియు నగరపాలక సంస్థలలో ఉన్న పేద విద్యార్ధిని విద్యార్ధులను దృష్టిలో ఉంచుకొని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏ ఇతర కార్పొరేట్ విద్యా సంస్థలకు తీసిపోని విధముగా ఫౌండేషన్ కోర్స్ ను ప్రారంభించి ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ ద్వారా పేద విద్యార్ధులను గుర్తించి వారిని పురపాలక మరియు నగరపాలక సంస్థల స్కూళ్ళలో గణనీయంగా ప్రవేశాలు జరిపించి సహాలీకృతం చేయడం జరిగింది.

అందులో బాగంగా ఈ విద్య సంవత్సరములో (2018-19) అన్ని పురపాలక మరియు నగరపాలక సంస్థ స్కూల్లో ఒకోటవ తరగతి, అరవ తరగతి మరియు ఎనిమీదవ తరగతి ప్రవేశాలు ఈ నెల అనగా 23-04-2018 నుండి 30-04-2018 జరుగుతుంది. కావున అన్ని జిల్లాల పధక సంచాలకులు మన ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా ULB కోఆర్డినేటర్ (హై స్కూల్) మరియు ULB కోఆర్డినేటర్ (ప్రైమరీ స్కూల్) సమన్వయము చేసుకొని ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయవలసినదిగా కోరడమైనది.

మిషన్ డైరెక్టర్, 20/4/2018
మెప్మా, ఆ. ప్ర

నకలు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ , ఆ.ప్ర, వారికి తగు సమచారం నిమితం.